**PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY**
**Admn. Office, Rajendranagar, Hyderabad**

PRO/147/2018. తేది:22-9-2018

వి.సుధాకర్
పౌరసంబంధాల అధికారి

పత్రిక ప్రకటన

విత్తనాల బస్తాలలో పాటించాల్సిన ప్రమాణాలు, సైజులపై శనివారం ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సదస్సు జరిగింది. పరిశోధనా సంచాలకులు డా॥జగదీశ్వర్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని వివిధపంటల ప్రిన్సిపల్ సైంటిస్ట్లు, వ్యవసాయశాఖ అధికారులు, విత్తనాభివృద్ధి, విత్తన ధృవీకరణ సంస్థల అధికారులు పాల్గొని పలు అంశాలపై చర్చించారు. వరి, మొక్కజొన్న, అపరాలు, నూనెగింజలు, చిరుధాన్యాల విత్తనాలు విక్రయించేందుకు అవసరమైన బస్తాల సైజులు, నాణ్యతపై చర్చించారు. విత్తన బస్తాలు, వాటిని నిల్వఉంచే విధానంపై విశ్వవిద్యాలయం సీడ్స్ సంచాలకులు డా॥నగేశ్ పవర్పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. విత్తనాల విక్రయానికి వినియోగించే బస్తాలలో ఏకసారూప్యత ఉండాలని ఈ సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు అభిప్రాయం వ్యక్తంచేశారు.

రాష్ట్ర విత్తన ధృవీకరణ సంస్థ సంచాలకులు డా॥కేశవులుతోపాటు పలువురు రైతులు, ప్రైవేటు విత్తన కంపెనీల ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

పౌరసంబంధాల అధికారి